ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

మేయర్ పదవిని పొందటం
కమ్యూనిస్టు పార్టీకి ఘన విజయం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 59 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 25 ఫిబ్రవరి 2026

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

**అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**పకడ్బందీగా పరీక్షల నిర్వహణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్**



**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , మిగతా2లో...



## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం**

**సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు మిగతా2లో...

## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

**- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం**

**- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని మిగతా2లో...

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**



**భోపాల్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారం మిగతా2లో...

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

**- మా నేతలను జైలులో పెడితే భయపడబోం**

**- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్**

**- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్**



**ఆదిలాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో మిగతా2లో...

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

**● ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా ● తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్' ● 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తి స్థాయిలో భరోసా కల్పించేలా, మిగతా2లో...

## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

**డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు**

**లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న**

**40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు**

**వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి**

**కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన మిగతా2లో...

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు**

**పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**



**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు.

## కేరళ..ఇక నుంచి కేరళం

**- కేంద్ర కేబినేట్ తీర్మానం**




**కేరళ,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం మిగతా2లో...

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్‌ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్‌గాజడెట్‌లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే ఎమ్జర్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# మీ అరచాకాలను ఇక సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# శశికళ కొత్త పార్టీ ప్రారంభం..
# పేరును త్వరలో ప్రకటిస్తానని వెల్లడి

**చెన్నై,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. జయలలిత జయంతి సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు. 2016లో జయలలిత మరణాంతరం జరిగిన సంఘటనలను శశికళ గుర్తుచేసుకుంటూ, అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా తనను ముఖ్యమంత్రి కావాలని కోరారని చెప్పారు. 'చిన్నమ్మా... మీరు తప్పనిసరిగా ముఖ్యమంత్రి కావాలి అని వాళ్లంతా నాతో అన్నారు' అని తెలిపారు. అయితే ఆ సమయంలో తాను వ్యక్తిగత పనులు ఉండటంతో అందుకు నిరాకరించానని, ఓ పన్నీరు సెల్వం ముఖ్యమంత్రిగా కొనసాగారని తెలిపారు. ఆ తదుపరి క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళను అన్నాడీఎంకే పార్టీ నుంచి బహిష్కరించారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది ప్రథమార్ధంలో జరగాల్సి ఉన్నాయి.

# హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

● తయారీదారును పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):**

హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# కేరళ..ఇక నుంచి కేరళం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

(మొదటి పేజీ తరువాయి)

కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

● బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ● ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమీషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి, హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..

**• దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**



**ములుగు జిల్లా, ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లలను మంగపేట, ముళ్ళ కట్ట, రామన్నగూడెం, కన్నాయిగూడెం పుష్కర ఘాట్ లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వంటింటి సంప్రదాయ పద్ధతులు ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మార్గం“

**• కాకతీయ డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విద్యార్థుల జిజ్ఞాస పరిశోధన**









**హనుమకొండ: ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో “అమ్మ వంటింటి సంప్రదాయ పద్ధతులు ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మార్గం” అనే అంశంపై క్షేత్ర పరిశోధన ను మైక్రో బయాలజీ విద్యార్థులచే ఫిబ్రవరి 19వ తారీఖు రోజున విభాగాధిపతి డా. పి. పల్లవి గారి పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా జిజ్ఞాస ప్రాజెక్టులో పాల్గొని మైక్రోబయాలజీ విద్యార్థులు, అన్ని వయసుల వారి ఆహారపు అలవాట్లను, జీర్ణాశయ సంబంధ వ్యాధులు, బయటి ఆహారపు అలవాట్లు వివిధ అంశాలపై కేడిసి కళాశాల మరియు సమీపంలోని కళాశాలలు, పాఠశాల విద్యార్థులపై పరిశీలన చేయడం జరిగింది. ముఖ్యంగా సంప్రదాయ ఆహారాలు, ఫెర్మెంటెడ్ (పులియబెట్టిన) ఆహార పదార్థాలు, ఇంటి వంటకాల ప్రాముఖ్యత మరియు వాటి వల్ల గట్ మైక్రోబయోమ్‌పై కలిగే ప్రభావం గురించి అధ్యయనం చేశారు.డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్ పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తారీకున నిర్వహించడం జరిగింది.విద్యార్థులు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఆధునిక ఫాస్ట్ ఫుడ్ అలవాట్లతో పోల్చి సంప్రదాయ ఆహారపు అలవాట్ల ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా పెరుగు, దోశ పిండి, ఇడ్లీ వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణాశయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వారు పేర్కొన్నారు.ఈ పరిశోధన కార్యక్రమం “జిజ్ఞాస స్టూడెంట్ రీసెర్చ్ ప్రాజెక్ట్”లో భాగంగా ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లోని కాలెజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం మరియు సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ పరిశోధన పరిశోధన కార్యక్రమాన్ని విభాగదుపతి డాక్టర్ బి పల్లవి అధ్యాపకులు డాక్టర్ కే రాజలక్ష్మి, డాక్టర్ పి జ్యోతి, ఎం ప్రత్యూష మరియు విద్యార్థులు పి.హర్షిని, బి శ్రీవిద్య ,జి సాయికృష్ణ ,కే పూజిత ,డి అమూల్య ,జి బన్నీ కార్తీక్ .సర్వేలో పాల్గొన్న అధ్యాపకులను మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి . శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం అభినందించి, విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనాత్మక కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో అప్టిట్యూడ్‌రీజనింగ్ శిక్షణ విజయవంతంగా ముగింపు

**• విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మార్గదర్శక కార్యక్రమం..**





**హనుమకొండ : ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (ఆటానమస్), హనుమకొండలో టీఎస్‌కేసీ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో, టాస్క్ సహకారంతో నిర్వహించిన రెండు రోజుల అప్టిట్యూడ్ మరియు రీజనింగ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఈ రోజు విజయవంతంగా ముగిసింది.ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అంకగణితం మరియు రీజనింగ్‌లో నిరంతర అభ్యాసం విజయం సాధించడానికి అత్యంత అవసరమని తెలిపారు. పోటీ పరీక్షలు మరియు నియామక ప్రక్రియల్లో భావనాత్మక స్పష్టత మరియు వేగం ముఖ్యమైన అంశాలని వివరించారు. ప్రతిరోజూ సాధన చేయడం ద్వారా ఉద్యోగ మరియు ఉన్నత విద్యావకాశాలను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు.వైస్ ప్రిన్సిపాళ్లు డా. రజని లత మరియు డా. రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డా. ఎ. అనిల్ కుమార్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. క్రమబద్ధమైన శిక్షణ మరియు మార్గదర్శక సాధన ద్వారా అప్టిట్యూడ్ పరీక్షల్లో ఖచ్చితత్వం మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ అవకాశాల్లో విజయాన్ని సాధించడానికి ఈ నైపుణ్యాలు కీలకమని వివరించారు.డా. శ్రీనాథ్, టాస్క్ ట్రైనర్ రాజేష్, డా. శ్రీకాంత్, డా. జి.కె. కుమార్, డా. చిన్నా, సాగర్, డా. యాకూబ్, డా. ఉమాదేవి, డా. నవీన్, వందనలి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**• వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ : ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 దీఏూూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు. 1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.





# సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని సస్పెండ్ చేయాలి

**• తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటినీలాద్రి డిమాండ్**



**ఏటూరునాగారం,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), ఏటూరునాగారంలో పరిపాలన పారదర్శకత పూర్తిగా లోపించి, గిరిజనుల అభివృద్ధికి శాపంగా మారిందని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటినీలాద్రి తీవ్ర స్థాయిలో ఆరోపించారు.ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ప్రాజెక్టు అధికారి తన బాధ్యతలను విస్మరించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గిరిజనులకు జవాబుదారీతనం లేకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దీని వల్ల ఐటీడీఏ పరిధిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు.గిరిజన సంఘ ప్రతినిధిగా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 01-11-2024న దరఖాస్తు చేయగా, నేటికీ నాలుగు నెలలు గడిచినా సమాచారం అందించకపోవడం గంభీరమైన ఉల్లంఘన అని పేర్కొన్నారు. ఆఫీస్ చుట్టూ తిరిగించడమే కాకుండా, “ఈ సమాచారం నీకెందుకు? నువ్వు ఏం చేస్తావు?“ అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించారు.ఇంతేకాక, సమాచార హక్కు చట్టం కమిషనర్‌కు అప్పీల్ చేసినప్పటికీ, పి.ఓ. గారు విచారణకు హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని తెలిపారు. ఇలా చట్టాన్ని ధిక్కరిస్తూ వ్యవహరించడం వెనుక ఎవరిని కాపాడాలన్న ఉద్దేశముందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తించాల్సిన ఐఏఎస్ అధికారి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే, ఐటీడీఏ ద్వారా గిరిజనులకు ఒరిగేదేమీ లేదనే ఆందోళన ఆదివాసీల్లో పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన సంఘ నాయకులు ప్రశ్నిస్తే, కొందరి ద్వారా ఫోన్లు చేయించి వారిని మభ్యపెట్టడం, తాయిలాల ఆశ చూపించి విమర్శలు రాకుండా మేనేజ్ చేయడం ద్వారా ఆదివాసీ ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.కావున, ప్రభుత్వం వెంటనే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు అధికారిని సస్పెండ్ చేసి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తుడుం దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

# ములుగు జిల్లా గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**ములుగు, ఫిబ్రవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (MGMLTA) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాల్ రావు సోమవారం ములుగు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటే శ్రీనివాస్ వర్మ, జనరల్ సెక్రటరీ చిడెం చంద్రశేఖర్, ముఖ్య సలహాదారు కోరెం శ్రీనివాస్, కోశాధికారి గొంది నవీన్, ఉపాధ్యక్షుడు బోదేబోయన గురుదేవ్, అసిస్టెంట్ ప్రెసిడెంట్లు బిజ్జ శిల్ప, ఇర్పా రజనీకాంత్, కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ రావు, ఇన్‌చార్జ్ ఏఎంఓ జినుకల దుర్గారావు, సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఎడ్ల కిరణ్తో పాటు కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాల్ రావును శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, జిల్లా ప్రజారోగ్య వ్యవస్థలో ల్యాబ్ టెక్నీషియన్ల సేవలు అత్యంత కీలకమైనవని తెలిపారు. వివిధ వైద్య నమూనాల పరీక్షల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి, రోగులకు సరైన చికిత్స అందించడంలో వారి పాత్ర అమూల్యమని ప్రశంసించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల సేవలను అభినందించారు.అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజారోగ్య సేవల పట్ల మరింత బాధ్యతతో పనిచేస్తామని, సాంకేతిక ఆధునీకరణ, సిబ్బంది శిక్షణ, నాణ్యమైన సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# మేయర్ పదవిని పొందటం కమ్యూనిస్టు పార్టీకి ఘన విజయం



**హనుమకొండ : ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం జిల్లాలో కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి మూడ్ గణేష్ మేయర్ గా ఎన్నికవ్వటం కమ్యూనిస్ట్ రాష్ట్ర పార్టీ చరిత్రలో ఘనవిజయంగా భావిస్తూ ఈ ఘన విజయానికి భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆ జిల్లా పార్టీ శ్రేణుల కృషి వల్ల మేయర్ పదవిని చేజెక్కించుకోవడం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు గొప్ప విజయంగా భావిస్తూ మంగళవారం హైదరాబాద్ లోని మాఖుధూమ్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆ జిల్లా పార్టీ విజయాన్ని అభినందిస్తూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎన్ జ్యోతి ఉపాధ్యక్షు రాలు ఎస్ ఛాయాదేవి సహాయ కార్యదర్శి, కోశాధికారి జె లక్ష్మి హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నల్లిని రాష్ట్ర మహిళా ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రేమ పావని రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మంజుల తదితరులు కూనం నేనికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

# భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**హైదరాబాద్ ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** భాగ్యనగరంలోని ప్రసిద్ధి చెందిన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందాలని ప్రవీణ్ రావు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకున్న నేపథ్యంలో, అమ్మవారి చల్లని చూపు బల్దియా పాలకవర్గంపై, నగర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ మహిళా కాంగ్రెస్ నేతలకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి..

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రధానంగా బూతు స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడంతో పాటు 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ సీనియర్ మహిళా నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని మహిళా చర్చించడం జరిగింది.సమావేశంలో భాగంగా కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని రాబోయే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి




తీసుకురావడానికి దశాబ్దాలుగా కష్ట పడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతూ మహిళా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు న్యాయం జరిగే విధంగా




కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కరీంనగర్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీలో కూడా మహిళా కాంగ్రెస్ లో కష్ట పడ్డ మహిళలకు అవకాశాలు దక్కే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాజుల సుకన్య గారు ,రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జ్యోతి రెడ్డి నగర అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ,కరీంనగర్ జిల్లా మహిళా బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ,కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ మహిళా అధ్యక్షులు,తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణులను సన్మానించిన ఎమ్మెల్యే...








**తిమ్మాపూర్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో ప్రతిభకనబర్చిన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో సీఎం కప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలన్నారు.పతకాలు సాధిస్తూ మన కీర్తిని ఖండాంతరాలు దాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి లింగారెడ్డి, హైస్కూల్ విద్యార్థినులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):**రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగుల (గోదాముల)ల నిర్మాణాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అధిక సామర్థ్యం గల గోదాములతోపాటు ఆధునిక గోదాముల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వీటిని నిర్మాణాలకు పూనుకున్నదని చెప్పారు. ఆహార ఉత్పత్తుల దిగుబడులకు అనుగుణంగా వ్యవసాయ మార్కెట్ స్థలాల్లో గోదాములను నిర్మిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణాలో అత్యధికంగా అత్యధికంగా వరి పండించే జిల్లాల్లో కరీంనగర్ ఒకటని, దిగుబడులకు తగ్గట్టుగా గోదాములు అందుబాటులో ఉండాలన్నారు.ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు రామకృష్ణ కాలనీలో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గోదాం నిర్మించాల్సిన




అవసరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ 19 కోట్ల రూపాయల మంజూరు చేశారన్నారు. అంతకు ముందు గోదాముల నిర్మాణాలకు అవసరమైన ఎస్సారెస్పీ స్థలం కేటాయింపు కోసం రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ఉత్తమ్,తుమ్మల, రాయల కృషి వల్లనే ఇక్కడ గోదాం సాధ్యమైందన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో గిడ్డంగుల నిర్మాణాలు చేపడతున్నామన్నారు. నిర్మాణ



పనుల వేగం పెంచడమే కాకుండా పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నామన్నారు.ప్రమాణాలు పాటించని వారిపై ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.నిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి,దావు సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొమ్మెర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సీఎండీ వరుణ్ రెడ్డి..





**రేగొండ, ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):**మంగళవారం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి. ఆలయంలో ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. సిఎండి వరుణ్ రెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ సంపత్ రావు. ఈవో మహేష్ శాల్వాతో సన్మానిచ్చారు. గర్భగుడిలో అర్చకులచే పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కరెంట్ స్తంభాలను స్ట్రీట్ లైటింగ్ పరిశీలించారు. వారి వెంట ఎస్సీ మలచూనాయక్. జగదీష్ బాబు. ఏ ఈ రాజు. సీనియర్ లైనింగ్ ఇన్స్పెక్టర్ కట్ల సదయ్య. రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్లతో కొత్త వెలుగులు: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..






**తిమ్మాపూర్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు తొంగిచూస్తాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో జరిగిన తమ్మనవేణి మల్లమ్మ, పుట్ట స్వరూప, పుల్లీ బేగం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో కాలంగా నిరుపేదలు సొంతింటి కల కోసం ఎదురు చూస్తున్నారని, ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కలను సాకారం చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదల ఆత్మగౌరవాన్ని ప్రభుత్వం పెంచిందన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తికావస్తున్నాయని, పూర్తయిన ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగం పెంచుతున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నవాబ్ ఇబ్రహీం షేక్, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్రా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగినేని కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు నూనె సురేష్, దాడి మొండయ్య, టి.స్వరూప, ఆవుల నర్సయ్య, నిసర్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ డివిజన్‌లో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ కేటాయింపు...

## • మేయర్, కమిషనర్‌కు ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్ బండ రమణారెడ్డి....



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్ లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్ కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగని శ్రీనివాస్, కమిషనర్ ప్రపుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్ , వంగల పవన్ ,పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్ , వేముల చంద్రశేఖర్ , వెంకటేష్ లతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో తిరుమల లడ్డుప్రసాదం విక్రయాలు: టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి వెల్లడి







**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 24 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని 25/ 02/2026 బుధవారం నుంచి విక్రయించడం జరుగుతుందని ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ఒక లడ్డు ధర రూ.50 రూపాయలు చొప్పున విక్రయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జి.కే బంజారా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులకు అభినందనల వెల్లువ



**రఘునాథపాలెం,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రఘునాథపాలెం మండలం పరిధిలోని జి.కే బంజారా గ్రామ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ మాలోత్ జ్యోతి దేవి సమర్థ నాయకత్వంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అలాగే మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు , బీఆర్ఎస్ నాయకులు మోహన్ రావు , గ్రామ సెక్రటరీ సీమ శ్రీ తదితరులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుండడం ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, శుభ్రత, రహదారులు, విద్యుత్, నీటి వంటి సమస్యల పరిష్కారంలో నాయకత్వం చూపుతున్నందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే సమిష్టి కృషితో జి.కే బంజారా గ్రామం మరింత పురోగతి సాధించాలని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

## • భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

# 2.40 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పాటు








## సీడీఏ ఆధ్వర్యంలో మూడు గ్రామాల్లో మంచినీటి సౌకర్యం ప్రారంభం

### సిడిఏ కార్యదర్శి, ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్

### వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**పెనుబల్లి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ (సీడీఏ) సంస్థ ముందడుగు వేసింది. మొత్తం 2 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో మూడు ప్రాంతాల్లో ఉచిత మంచినీటి చేతిపంపులను ఏర్పాటు చేసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్, సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ. ఎనోష్ కుమార్ పాల్గొన్నారు. ఉప్పలచిలక ఎస్సీ కాలనీ, లంకపల్లి గ్రామంలోని మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న బాలికల గురుకుల పాఠశాల ఆవరణములో అలాగే కొనిజర్ల మండలం బసాపురం గ్రామంలో ఈ చేతిపంపులను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు గత కొన్నేళ్లుగా త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన సీడీఏ సంస్థ అవసరమైన చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా సీడీఏ కార్యదర్శి రెవ. ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక అవసరమైన త్రాగునీటి సమస్యను పరిష్కరించడం మా సంస్థ ముఖ్య లక్ష్యం. గ్రామాల్లో దాహార్తిని తీర్చేందుకు అవసరమైన చోట గుర్తించి ఉచితంగా చేతిపంపులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు ఇకపై నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అని తెలిపారు. లంకపల్లి, బసాపురం గ్రామాల్లో ముఖ్యంగా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చేతిపంపులు అందుబాటులోకి రావడంతో స్థానికులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు మైకేల్ వైజర్, రెవ. ఎనోష్ కుమార్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి సీడీఏ సంస్థ చేస్తున్న సేవలను స్థానికులు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని కోరారు. త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా తీసుకున్న ఈ చర్యలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నాయకులు, ఎఐసిసి నాయకులు మెషెక్ , వర్ధన్, జీవన్ పలువురు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో ధ్వజారోహణం





**ఏపీ: అన్నమయ్య జిల్లా:పుంగనూరు:ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** పుంగనూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మేష లగ్నంలో శస్త్రోత్వంగా వేద పండితులు ధ్వజారోహణంపై గరుడ ధ్వజాన్ని ఎగురువేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రాశస్యంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారు పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో టిటిడి టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఆలయ అర్చకులు శ్రీనివాసులుచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాళ్లబండి దివ్యభారతికి ఘన నివాళి

### - ఆపద సమయంలో సంఘం గ్రామీణ వైద్యులకు అండగా ఉంటుంది

### - తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్

### - దశదిన కార్యక్రమంలో సంఘ నేతల హృదయస్పర్శ



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆపద సమయంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం గ్రామీణ వైద్యులకు అన్ని వేళలా అండగా ఉంటుందని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ అభయమిచ్చారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం కల్లూరు మండల అధ్యక్షులు రాళ్లబండి వీర బ్రహ్మాచారి సతీమణి రాళ్లబండి దివ్యభారతి దశదిన కార్యక్రమం వారి స్వగృహం కొనిజర్ల మండలం, పెద్ద మునగాల గ్రామంలో మంగళవారం అత్యంత విషాదభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో హాజరై దివ్యభారతికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ మాట్లాడుతూ.. దివ్యభారతి అకాల మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సంఘానికి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూరి నరసింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నారపు నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వీరభద్రం సంతాపం తెలియజేస్తూ వీర బ్రహ్మాచారి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి షేక్ సిద్దు, జిల్లా కోశాధికారి కమర్తపు వీర నాగేశ్వరావు లు మాట్లాడుతూ.. ఈ విషాద సమయంలో సంఘం మొత్తం కుటుంబంతోనే ఉందని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు టి.వీ.కే. చారి, పెనుగోలు మండల అధ్యక్షులు చావగాని నాగరాజు, మండల కార్యవర్గ సభ్యులు నెలకుర్తి గణేష్, మోదుగు నాగమల్లేశ్వరరావు, బండారు గోపి తదితరులు నివాళులు అర్పించారు. కార్యక్రమం మొత్తం హృదయాన్ని కలచివేసే వాతావరణంలో సాగింది. దివ్యభారతి స్మృతులు, ఆమె కుటుంబంతో గడిపిన మధుర జ్ఞాపకాలు పలువురి కళ్లను చెమ్మగిల్లేలా చేశాయి. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి ధైర్యం చెప్పడం మన అందరి బాధ్యత అని నేతలు పేర్కొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు అందరికీ విజయీభవ

### - 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ

**షాద్ నగర్, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే షాద్ నగర్ నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు అందరికీ విజయీభవ అంటూ 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్పీ శివ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని, కన్నవారికి మంచి పేరు తెచ్చి కలలు సాకారం చేసుకోవాలని మంచి ఉత్తీర్ణతతో పై చదువులకు ముందడుగు వేయాలని కోరారు.

# 48వ డివిజన్ రోడ్లుడ్రైనేజీ దుస్థితిపై ప్రజల ధర్నా







### - మంత్రి హామీతో త్వరలోనే అభివృద్ధి పనులు

### - కాంగ్రెస్ నాయకుడు అల్లే సాయి కిరణ్ భరోసా

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరం, 48వ డివిజన్‌లో రోడ్లన్నీ గుంతలు ఏర్పడి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దుమ్ము ఎక్కువగా లేచి ప్రజలు ఆరోగ్య సమస్యలతో పాటు నిత్యజీవితంలో తీవ్ర అసౌకర్యం అనుభవిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులకు నిరసనగా అదే రోడ్డుపై మంగళవారం స్థానిక ప్రజలు ధర్నా నిర్వహించారు. రోడ్లు వెంటనే బాగుచేయాలని, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 30 నిమిషాల పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయి కిరణ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలల తరబడి కొనసాగుతున్న సమస్యలను వారం రోజుల క్రితమే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. డ్రైనేజీతో పాటు రోడ్ల ఏర్పాటు, వీధి దీపాల సమస్య పరిష్కారం, సకాలంలో త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని సాయి కిరణ్ స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్ అశ్రద్ధ, నిర్లక్ష్యమే అభివృద్ధి పనులు ఆగిపోవడానికి కారణమని విమర్శించారు. నెలల తరబడి వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా కార్పొరేటర్ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని అభయమిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రభుత్వ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు అవసరమైన అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సాయి కిరణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను ఆదరిస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించి సంయమనం పాటించాలని కోరారు. అనంతరం 3 టౌన్ సిఐ మోహన్ బాబు తన బృందంతో వచ్చి ప్రజలను ఒప్పించి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్య బాలాజీ, తరుణ్, రామిరెడ్డి, కిషోర్, హరీష్, సారంగపాణి, రాహుల్ రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం




### - ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం - వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాదరావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148, 149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటీ పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్నా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ... భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలకు అండగా ఉంటా....

**• నియోజకవర్గం లో 20వేల క్రియ శీలక సభ్యత్వ నమోదులు చేయిస్తాం. ఎన్. వేణు గోపాల్ రెడ్డి**





**ఏపీ: అన్నమయ్య జిల్లా:పుంగనూరు: ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి)** నియోజకవర్గం జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు జనసైనికులు,వీర మహిళలకు అండగా నిలిచేందుకు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మహోత్తర కార్యక్రమం లో భాగంగా నేడు చదళ్ళ గ్రామం లో నియోజకవర్గం జన సేన నాయకులు ఎన్. వేణు గోపాల్ రెడ్డి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా APIIC డైరెక్టర్ మై ఫోర్స్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తను కొత్త తరం నాయకులు గా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా నేడు పుంగనూరు నియోజకవర్గం జనసేన నాయకులు ఎన్.వేణుగోపాల్ రెడ్డి పవన్ కళ్యాణ్ వారి ఆశయాలను ఆదర్శంగా చేసుకోని నియోజకవర్గంలోని కార్యకర్తల సమన్వయం తో పార్టీ సభ్యత్వం చేపట్టనున్నారన్నారు. అనంతరం ఎన్. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం తీసుకోవడంతో వారి కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటిదాకా సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే ఐదు లక్షల వరకు వారికి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో ఇరవై వేల సభ్యత్వాలు నమోదు చేసి మొదటి స్థానంలో నిలుపుతానని అన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్తున్నానని జనసేన పార్టీ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. క్రియ శీలక సభ్యత్వాలు చేయించడానికి పట్టణ మరియు మండల నాయకులు ,జన సైనికులు ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ మరియు మండల నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దేవాలయంలో. కొలువుదీరనున్న దేవతామూర్తులు

## ఖమ్మం కోదాడ వెంకటగిరి ఎక్స్. రోడ్డు నుండి 1 కిలోమీటర్ దూరంలో నిర్మితమైన దేవాలయం ముదిగొండ వెళ్ళు రహదారి





**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న కార్యక్రమాలు..ఖమ్మం.ఎదులాపురం. నూతన.మున్సిపాలిటీ వెంకటగిరి ప్రాంతం 13.వ వార్డు నందు నూతన కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు.వార్డు పరిధిలో దేవాలయం నిర్మించ్చి న కమిటీ వారు దేవాలయాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రమించి నాలుగు సంవత్సరాల కాలంలో. నిర్మాణం పూర్తి చేసికొంత భక్తులందించిన సాయ సహకారాలతో సుమారుగా 2. కోట్ల రూపాయల వ్యయంతో దేవాలయం నిర్మాణం పూర్తి చేసి భక్తులకు. చూడ ముచ్చటగా అహల్లాదకరంగా అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణం పూర్తిచేసుకునినేడు.దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టకు. శుభ ముహూర్తం సమయం నిర్ణయించి వేద పండితుల మంత్రోత్సవాలతో మేళ్ల తాళ్లలతో భక్తుల నడుమ అంగరంగ వైభవంగా దేవతామూర్తులను ఆలయంలో ప్రతిష్టించనున్నారు.సమయం.25.2.2026. ఉదయం 10 గంటల 11 నిమిషాలకు వేలాదిమంది.భక్త మహాసేయుల నడుమ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నులపండుగా దేవాలయంలో.కొలువుదీరనున్న.దేవతామూర్తులు. శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట. శ్రీ గణపతి.శ్రీ.శిరిడి సాయి బాబా.శ్రీ శివలింగ. నందీశ్వరుల. దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట.ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించి దేవతామూర్తుల అనుగ్రహం పొందాలని,వేలాదిగా భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాలు స్వీకరించాలని దేవాలయ కమిటీ వారుకోరుతున్నారు.

## పెండింగ్ బిల్లుల కోసం మెమోరాండం

**నడికూడ,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామాలలోని మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లుల కోసం పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య కు హైదరాబాదులో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం మెమోరాండం ఇచ్చినట్టు నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నిధులు 15 ఫైనాన్స్ నుంచి నిధులు విడుదల చేయాలని అయన అన్నారు. ఈ విషయంపై మెమోరాండం ఇవ్వగా పంచాయతీరాజ్ కమిషనర్ సానుకూలంగా స్పందించి రికార్డు ప్రకారం బిల్లులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాజీ సర్పంచ్ లు యాదయ్య గౌడ్, ముస్తాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బుట్ల సంధ్యా రవి రాష్ట్ర సర్పంచులు పాల్గొన్నారు



## సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో రూ.95 వేలకే మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స



**• ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని**



**హైదరాబాద్ ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పేద రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కాచిగూడలోని సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తోందని ట్రస్టీ ఎన్.సుకుమార్, జనరల్ మేనేజ ర్లు ఏ. సోమారెడ్డి, కే.శేషాద్రి, పి. ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగళవారం కాచిగూడలోని హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ శశిధరన్, డాక్టర్ జి. ప్రతాప్ రెడ్డి, డాక్టర్ గోవింద్ గాంధీ లతో కలిసి వారు మాట్లాడారు. హాస్పిటల్లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకునే పేద రోగులకు నందిని రమేష్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు సబ్సిడిగా అందిస్తున్నట్లు వా రు తెలిపారు. ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.2లక్షల వరకు అయ్యే ఖర్చును సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్సకు రూ.1,45,000 వరకు ఖర్చు అవుతుందని, అందులో ట్రస్ట్ ద్వారా రూ.50వేలు చెల్లిస్తుండటంతో ప్రత్యేక ప్యాకేజీతో రూ. 95 వేలకే మోకాలికీలు మార్పిడి శస్త్ర చికిత్స పూర్తవుతుందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించదని స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఆరోగ్య బీమా సదుపాయం ఉన్న వారు, సి.జీ.హెచ్.ఎస్ ఉద్యోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోగలరని తెలిపా రు. అమెరికా టెక్నాల జీతో చేయబడిన ఇంప్లాంట్ ఉపయోగిస్తూ అనుభవజ్ఞు లైన ఆర్థోపె డిక్ వైద్యులచే శస్త్ర చికిత్సలు చే యడం జరుగుతుందన్నారు. చికి త్సా విధానంలో ఏలాంటి మార్పు ఉండదని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందుతున్న మాదిరిగానే ఇక్కడ వైద్య సేవలు అందుతాయ ని వారు పేర్కొన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రెండో రోజు నడిపించ డం జరుగుతుందని, మూడో రోజు డిస్ ఛార్జ్ చేస్తామని తెలిపారు. రెండు వారాల తరువాత పనులను యదా విధిగా చేసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెంబర్: 799 5273 377ద్వారా సంప్రదించ వచ్చునని వారు సూచించారు.

## శాస్త్రీయ దృక్పథంతో బోధించాలి

**• విద్యార్థుల పరిశోధనలే దేశ ప్రగతికి సోపానాలు • ఇస్రో శాస్త్రవేత్త అనుమాండ్ల సుకృత**



**నడికూడ, ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** నడి కూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆహ్వానం మేరకు ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు స్పూర్తిగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఇస్రో సైంటిస్టులను పాఠశాల సందర్శనకు ఆహ్వానించడం జరిగిందని అన్నారు . అనంతరం ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథంతో విద్యాబోధన చేయాలని అప్పుడే విద్యార్థులలో కొత్త ఆలోచనలు వస్తాయని అన్నారు. విద్యార్థుల పరిశోధనలే దేశ ప్రగతికి సోపానాలవుతాయని అన్నారు విద్యార్థులు ఎప్పుడు కొత్త ఆలోచనలతో ఉపాధ్యాయులను ప్రశ్నలు అడగాలని తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి కోసం వారికి ప్రయోగాత్మక, పరిశీలనాత్మక విద్యను అందించడానికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనీయులని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులలో చైతన్యం నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం ఇతరులకు మార్గదర్శనం. విద్యార్థుల చైతన్యం విజ్ఞానాన్ని తెలుసుకోవాలని ఆలోచన నన్ను ఆకట్టుకుంది అని తెలియజేశారు.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని అన్నారు.సుకృత విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించిన విధం విద్యార్థుల్లో ఉత్సాహం నింపిందని ఈ సందర్భంగా సైంటిస్ట్ సుకృత రాకెట్ మంచి సెట్ లైట్స్ పనితీరును ఇస్రో యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించే అందుకుగాను టెలిస్కోప్ బహుమతిగా ఇవ్వనైనది. అనంతరం పాఠశాల ఆవరణంలో పర్యావరణాన్ని కాపాడాలంటూ మొక్కను నాటారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ ఆయాలు అరుణ, రమ, సుశీల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వ సానుకూల దృక్పథానికి హర్షం

**- మలిదశ ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి**

**- ఉద్యమకారుల సమస్యలపై హైకోర్టు ఆదేశాలకు స్వాగతం**

**- మలిదశ ఉద్యమకారులకు న్యాయం దిశగా ముందడుగు**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మలిదశ ఉద్యమకారుల సమస్యలపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సానుకూల ఆదేశాలు ఉద్యమకారుల జీవితాల్లో ఆశాకిరణంగా నిలిచాయని మలిదశ ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి అన్నారు. న్యాయస్థానం స్పందనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం పట్ల ఖమ్మం జిల్లా ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం మయూరి సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం మలిదశ ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారుల సేవలను గుర్తించి న్యాయబద్ధమైన పరిష్కారం దిశగా చర్యలు జరుగుతుండటంతో ప్రభుత్వం పట్ల విశ్వాసం మరింత పెరిగిందని పోతురాజు రమాదేవి పేర్కొన్నారు. ఉద్యమకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చొరవ చూపిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డికి ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హైకోర్టులో ఉద్యమకారుల తరఫున బలమైన వాదనలు వినిపించి న్యాయ విజయం దిశగా నడిపించిన న్యాయవాది కరుణాకర్ రెడ్డిని వారు ప్రశంసించారు. ముఖ్యంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, అర్హులైన వారికి పెన్షన్ల మంజూరు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల త్యాగాలకు గౌరవం ఇస్తూ న్యాయం దిశగా సాగుతున్న ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వ ప్రజాస్వామ్య బాధ్యతకు నిదర్శనమని ఉద్యమకారులు పేర్కొన్నారు. ప్రభుత్వంప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ ప్రక్రియ కొనసాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఇప్పటికే ముందడుగులు వేస్తుండటం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న, ఉద్యమకారులు అలవాల నాగేశ్వరరావు, కృష్ణ, మరియా కుమారి, భాగ్యలక్ష్మి, పద్మ, వీరలక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సైబర్ మోసగాళ్ల గ్యాంగ్ బట్టబయలు

**● 14 మంది అరెస్ట్.... 8 మంది పరారీలో ● స్టాక్, క్రిప్టో, గేమింగ్ పేర్లతో కోట్ల రూపాయల మోసం**





**సత్తుపల్లి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సైబర్ నేరములో మోసపోయిన ఒక బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసులు14 మందిని అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్లూరు ఎసిపి వసుంధర యాదవ్ తెలిపారు. అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లతో జతకట్టిన మోసగాళ్ల గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి పెద్ద ఎత్తున సైబర్ మోసాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్రైమ్ నంబర్ 86/2026 గా నమోదు చేసిన ఈ కేసులో సెక్షన్లు 318(4), 319(2), 336(3), 338 రీ/ష 3(5)తో పాటు ఐటీ చట్టం 66–డి కింద కేసు నమోదు చేశారు. సైబర్ మోసానికి గురైన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 23న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో ప్రధాన నిందితుడైన ఉడతనేని వికాస్ చౌదరిని 23న సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం అదే రోజు సాయంత్రం 7 గంటలకు అడపా రామ వెంకట చరణ్ చౌదరి అలియాస్ చరణ్‌ను సత్తుపల్లి బస్టాండ్‌లో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగప్రియ 2020 నుంచి ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, స్టాక్ మార్కెట్, క్రిప్టో ట్రేడింగ్ పేర్లతో మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. విదేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ దేశంలోని పౌరులకు ఫోన్లు చేసి అధిక లాభాల ఆశ చూపించి టెలిగ్రామ్ గ్రూపుల్లో చేర్చి, నకిలీ లింకులు, క్యూ ఆర్ కోడ్‌లు పంపి వారి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు కాజేసేవారని పోలీసులు వెల్లడించారు. మోసపూరితంగా సంపాదించిన సొమ్మును ఏజెంట్ల ద్వారా బ్యాంక్ కరెంట్ ఖాతాల్లోకి మళ్లించి, అక్కడి నుంచి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేసి, చివరికి అమెరికన్ డాలర్లు, క్రిప్టో కరెన్సీగా మారుస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. చరణ్ ఇచ్చిన సమాచారం మేరకు రాత్రి 9.30 గంటలకు మొత్తం14 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న బొప్పన నాగప్రియతో పాటు మరో 7 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులు పలువురు వ్యక్తుల పేర్లపై బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, ఒక్కో ఖాతాకు రూ.10,000 చెల్లించి, మధ్యవర్తులకు రూ.20,000 కమిషన్ ఇచ్చినట్లు విచారణలో ఒప్పుకున్నారు. అకౌంట్లు తెరిపించిన వారికి నెలకు రూ.50,000 వేతనం కూడా ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ గ్యాంగ్ అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో సంబంధాలు పెట్టుకొని పెట్టుబడులు, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్, క్రిప్టో ట్రేడింగ్ పేర్లతో ప్రజలను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అరెస్టు చేసిన నేరస్తుల వివరాలుఉడతనేని వికాస్ చౌదరి, అడపా రామ వెంకట చరణ్ చౌదరి ఏ చరణ్, అడపా సూర్య వెంకట తరుణ్, ఇలాసారపు అనిరుధ్‌పోట్రు వంశీ, పోట్రు చైతన్య సాయి, దోసపాటి నవీన్, నల్లబోతుల భవాని సత్య శేఖర్, కాపుగంటి జోగేంద్ర శేషుదేవళ్ళ వేణు, మామిడిశెట్టి సాయి కుమార్, పటాన్ ఇమ్రాన్ ఖాన్, ఉప్పతల గోపి, దెబ్బల వెంకటేష్ వివరాలను పోలీసులు వెల్లడించారు. తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుల వివరాలుబొప్పన నాగ ప్రియ, ఇస్లావత్ లక్ష్మి కళ్యాణ్, శీలం వేణు గోపాల రావు, నల్లంగుల శ్వేతన్, వీరం శెట్టి వంశీ, బిల్లా సాయి తరుణ్, సంగం ప్రవీణ్ కుమార్, భూక్యా తరుణ్ లను త్వరలోనే అరెస్ట్ చేస్తామని వారి వివరాలను పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం కేసు పరిశోధనలో ఉండగా పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని కల్లూరు ఏసీపి వసుంధర యాదవ్ తెలిపారు.

# 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసుల ధర్నా

**● దుమ్ముధూళి నుంచి కాపాడండి ● రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేయండి ● బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు ● అర్ధగంటపాటు రాస్తారోకోతో ఆందోళన**








**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 48వ డివిజన్ పరిధిలోని దానవాయిగూడెం పార్క్ వెళ్లే ప్రధాన రూట్‌లో రోడ్లు అత్యంత అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై గుంతలు, గుంతలుగా మారిన ఉపరితలం కారణంగా రోజూ దుమ్ము, ధూళి ఎగసిపడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు దానవాయిగూడెం వెళ్లే రహదారిపై స్థానికులు అర్ధగంటపాటు రాస్తారోకో చేపట్టారు. ఈ నిరసనలో మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు మాట్లాడుతూ.. రోడ్ల దుస్థితి వల్ల ప్రజలకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత మంత్రి వెంటనే స్పందించి తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని స్థానికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శాభాసు రమణ, కృష్ణ, వంగల వెంకట్, నరసింహ రావు, ఆర్టీసీ బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్లకు పదోన్నతి కల్పించండి



**హన్మకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ శాఖలోపదోన్నతులు సుమారు 150 మంది తహాశీల్దార్లు 10 నుంచి 12 సంవత్సరాలకు పైగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నరని, శాఖలో దిగువ స్థాయి అధికారుల ప్రమోషన్లు కూడా స్థబ్దతకు గురయ్యాయని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ వివరించింది. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, భూసంబంధిత సమస్యల పరిష్కారం, విపత్తు నిర్వహణ, ఎన్నికల నిర్వహణ వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్న తహాశీల్దార్లకు అడహక్ ప్రమోషన్లు మంజూరు చేయవలసిందిగా ట్రెసా విజ్ఞప్తి చేసింది. ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రతినిధి బృందం సీఎం క్యాంప్ ఆఫీస్ కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించింది. టీఈజేఏసీ నాయకులతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం సమగ్ర ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలనే నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో దాదాపు 632 మంది ఔట్సోర్సింగ్ ఆపరేటర్లు సంవత్సరాలుగా 20 సేవలందిస్తున్నారని, భూసంబంధిత రికార్డుల నిర్వహణ, ధరణి వ్యవస్థలో డేటా నమోదు, ప్రజా సేవల అందజేత వంటి కీలక పనులను నిర్వహిస్తున్నారని. 2026 మార్చి 31 తర్వాత వీరిని కొనసాగించరాదనే ఆదేశాలు తీవ్ర ఆందోళనకు దారి తీశాయని, శాఖలో ఉన్న ఖాళీల దృష్ట్యా వీరి సేవలను కొనసాగించవలసిందిగా ట్రెసా కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లు ఎంతోకాలంగా వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నరని. పెరుగుతున్న జీవన వ్యయం నేపథ్యంలో వేతన సవరణను త్వరితగతిన అమలు చేయడం ద్వారా లక్షలాది ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఊరట కలిగించవచ్చని ట్రెసా పేర్కొంది. కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# సిద్ధాపురంలో వృద్ధుడి దారుణ హత్య



**హన్మకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని సిద్ధాపురం గ్రామంలో ఘోరం జరిగింది. కుటుంబ కలహాల నేపద్యంలో బాల్ని మొగిలి అనే వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతుడి కుమారుడు బాల్ని రాజ్ కుమార్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు బాల్ని మొగిలి అతని భార్య సరోజన గత 20 సంవత్సరాలుగా హన్మకొండ లోని అమృత హాస్పటల్లో సెక్యూరిటీ గార్డు లుగా పనిచేస్తూ అక్కడే నివసించేవారు సిద్ధాపురం లో ఉన్న వారి సొంత ఇంట్లో సరోజన చెల్లెలు మొగిలికి చిన్నమ్మ వరస వంగ ఇందిరా నివసిస్తూ వస్తుంది మూడు నెలల క్రితం మొగిలి భార్య సరోజన మరణించడంతో అతను తిరిగి తన సొంత గ్రామమైన సిద్ధాపురం కు వచ్చి అదే ఇంట్లో ఉండడం ప్రారంభించాడు ఒకే ఇంట్లో ఉంటున్న మొగిలి కి ఇందిర కు మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని మొగిలి తన కుమారుడు రాజ్ కుమార్ కు కూడా పలుమార్లు చెప్పి బాధపడ్డాడు ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం మొగిలి తన ఇంటి వెనకా శవమై కనిపించాడు రాజకుమార్ అక్కడికి చేరుకొని చూడగానే తండ్రి ముఖం నుదుటి పై పదునైన ఆయుధంతో దాడి చేసిన గుర్తులు మెడ చాతి పై కమ్మిన గాయాలు ఉన్నాయి. హత్య సమాచారం అందుకున్న వెంటనే డిసిపి దారా కవిత హసన్ పర్తి సీఐ బట్టే చేరాలు ఎస్సైలు దేవేందర్ రవి, గోవర్ధన్ సుజిత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు మృతదేహాన్ని పరిశీలించి క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు ఆస్తి గొడవలు లేదా వ్యక్తిగత కక్షల కారణంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు వంగర ఇందర పై మర్డర్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు నిందితురాలినీ అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నామని త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# ఆత్మకూర్‌లో అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమం



**ఆత్మకూర్, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూర్ ప్రధాన కేంద్రంలో మంగళవారం రోజు 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకీత్ కుమార్, మనీషా నెహ్రా, పరకాల ఏసీపీ సతీష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఎస్ఐ తిరుపతి, ఎస్ఐ సతీష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టం కలిగించవచ్చని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెల్మెట్లను పంపిణీ చేసి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. అనంతరం ఆత్మకూర్ పోచమ్మ ఆలయం నుండి గూడెప్పాడు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై సందేశాన్ని విస్తృతంగా చాటారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం కలుగుతుందని పోలీసు అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పేద మధ్యతరగతి వారికి మెడికవర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు



**కాకినాడ ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**–ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతివారికి వైద్య సేవలు ముఖ్యం అటువంటి వైద్య సేవలు యాదమ్మ మధ్యతరగతి వారికి కూడా అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతో కాకినాడ ఏడిబి రోడ్ లో గల మెడికవర్ ఆసుపత్రిలో అతి తక్కువ ధరలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఉద్దేశంతో ఈ ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేశామని ఏర్పాటు హాస్పటల్ ముఖ్య కార్యనిర్వాణా అధికారి నంది కోళ్ల అంజిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, కుండల సాయిబాబు, కాళ్ల ధనరాజు, తుమ్మలపల్లి నాని, మారే బుజ్జి తదితరులు ఈ వైద్య పరీక్షల గురించి అన్న పోస్టర్ను ఆవిష్కరించారు.

# ప్రజా ప్రతినిధులను కలసిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగస్తులు



**హన్మకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ గ్రామపంచాయతీలో రాష్ట్ర ఎన్ హెచ్ ఎం జేఏసీ పిలుపుమేరకు ప్రజా ప్రతినిధుల ములాకత్ లో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకోబడిన గ్రామ సర్పంచు లందరికీ ఉద్యోగస్తుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకోబడినది అందులో భాగంగా ధర్మసాగర్ మండల్ లో గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసుకొని ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తుల సమస్యలని వారికి వివరించి ఎమ్మెల్యే దృష్టికి అలాగే మినిస్టర్ల దృష్టికి అలాగే చీఫ్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి రెగ్యులరైజ్ చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలని వారిని కోరారు. సానుకూలంగా స్పందిస్తూ ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్యం బాగుంది అంటే మీ ఎనలేని సేవ ఎంతో ఉంది అని గుర్తిస్తూ కరోనా కష్టకాలంలో కూడా మీ సేవలో మర్చిపోలేనివని ప్రజలలో నుండి మీ ఎన్ హెచ్ ఎం డిపార్ట్మెంట్ కి అందరూ కూడా సానుకూలంగా స్పందిస్తున్నారని గ్రామ సర్పంచ్ గుర్తు చేయడం గమనార్హం. గ్రామ సర్పంచి పరిధిలో ఉన్న రెండు సబ్ సెంటర్ లోని ఉపకేంద్ర మరమ్మత్తులు చేసి, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ డాక్టర్ పుట్ట మహేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి వివిధ దశల్లో రాష్ట్ర స్థాయి వరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ ఉద్యోగాన్ని నిర్వహిస్తున్న క్రమంలో పని భారం ఉన్నప్పటికీ, జీతం సక్రమంగా లేనప్పటికీ, ఆరోగ్య భద్రత లేనప్పటికీ, మహిళా ఉద్యోగులకు 180 రోజుల పెయిడ్ మితారినిటీ లీవ్స్ లేనప్పటికీ, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కి గత నాలుగైదు నెలల జీతం లేనప్పటికీ, వివిధ క్యాడర్లో ఉన్న ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ ఇబ్బందులు పడుతున్నప్పటికీ, వారు పనిచేసే దగ్గర మౌలిక సదుపాయాలు లేనప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకి సేవలు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విన్నవించుకోవడం జరిగింది. ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులందరినీ డాక్టర్ నుండి సెక్యూరిటీ గార్డ్ వరకి ప్రతి ఒక్క ఎన్ హెచ్ ఎం ఉద్యోగిని విశాల హృదయంతో మమ్మల్ని గుర్తించుకొని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్ ఏఎన్ఎమ్స్ సుజాత, ప్రశాంతి, అరుణ , రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల త్యాగాలు, సేవలకు ప్రభుత్వ స్పందన హర్షణీయం

**- ఇచ్చిన హామీలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన అభినందనీయం**

**- మలిదశ ఉద్యమకారుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ కృష్ణబాబు**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సానుకూల ఆదేశాలు ఉద్యమకారుల జీవితాల్లో ఆశాకిరణంగా నిలిచాయని మలిదశ ఉద్యమకారుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ కృష్ణబాబు అన్నారు. న్యాయస్థానం స్పందనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం పట్ల ఖమ్మం జిల్లా ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మయూరి సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం మలిదశ ఉద్యమకారుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ కృష్ణబాబు ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తించి న్యాయబద్ధమై పరిష్కారం దిశగా చర్యలు జరుగుతుండటంతో ప్రభుత్వం పట్ల విశ్వాసం మరింత పెరిగిందని షేక్ కృష్ణబాబు పేర్కొన్నారు. ఉద్యమకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చొరవ చూపిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హైకోర్టులో ఉద్యమకారుల తరఫున బలమైన వాదనలు వినిపించి న్యాయ విజయం దిశగా నడిపించిన న్యాయవాది కరుణాకర్ రెడ్డిని వారు ప్రశంసించారు. ముఖ్యంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, అర్హులైన వారికి పెన్షన్ల మంజూరు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల త్యాగాలకు గౌరవం ఇస్తూ న్యాయం దిశగా సాగుతున్న ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వ ప్రజాస్వామ్య బాధ్యతకు నిదర్శన మని ఉద్యమకారులు పేర్కొన్నారు. ప్రభుత్వంప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ ప్రక్రియ కొనసాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఇప్పటికే ముందడుగులు వేస్తుండటం అభినందనీయ మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ



సంఘం అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, మలిదశ ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి, కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న, ఉద్యమకారులు అలవాల నాగేశ్వరరావు, కృష్ణ, మరియా కుమారి, భాగ్యలక్ష్మి, పద్మ, వీరలక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలి

**• బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో రజకులపై దాడి చేసి రెండు నెలల చిన్నారి పసిపాపను హత్య చేసినటువంటి రెడ్డి కులస్తులపై మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ ఖమ్మం నందు జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు అధ్యక్షతన నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ బి. ఉపేంద్ర సాహూ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు సంయుక్తంగా



మాట్లాడుతూ... మల్లన్న జాతరలో దేవదర్శనానికి వెళ్లినటువంటి చాకలి కులస్తులపై విచక్షణంగా దాడిచేసి మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తూ, రెండు నెలల పసి పాపను హత్య చేసినటువంటి కుమ్మెర గ్రామరెడ్డి కులస్తులపై మర్డర్ కేసు నమోదుచేసి తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా భాదిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా, ప్రభుత్వం ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, పోలీసు రక్షణ కల్పించి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్లు పల్లెపొంగు విజయ్ కుమార్, కర్రి కృష్ణ, జిల్లా ఇన్చార్జిలు ఎం పుల్లయ్య, అయితగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు వేల్పుల రామయ్య, మిరియాల నాగరాజు, మట్టే నాగేశ్వరావు, బుర్ర ఉపేందర్, కారుమంచి నాగరాజు, దారెల్లి రమేష్, రమేష్ యాదవ్, నల్లగట్టు శంకర్, రామకృష్ణ యాదవ్, రాజశేఖర్, సత్యనారాయణ, డి.యస్.పి నాయకులు రవి మహరాజ్, కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు వినతి




**చిత్తూరు, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్)** :జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడేషన్ సమస్యలు మరియు పెండింగ్ అంశాలపై చిత్తూరు జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం మంగళవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా లిఖితపూర్వక వినతిపత్రంగా సమర్పించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రంలో మొత్తం 11 ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ, పెండింగ్‌లో ఉన్న మీడియా అక్రిడేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని మొదటి డిమాండ్‌గా పేర్కొన్నారు. అర్హత ఉన్న పత్రికా విలేకరులకు అనవసర ఆలస్యం లేకుండా అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత ఉండాలని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు నెలకు రూ.15 వేల గౌరవ వేతనం పింఛన్ మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీర్ఘకాలంగా సేవలందించిన జర్నలిస్టులకు ఆర్థిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌లో క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేసి, వైద్య చికిత్స సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. సమావేశంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు సాటి గంగాధర్, ఏ బాలాజీ, లక్ష్మీపతి, జి హరిప్రసాద్, ఎంజీ గోపి, కే ఉమాశంకర్, పి రాజేంద్రనాయుడు, పి చంద్రప్రకాష్, బి జగదీశ్వరన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహదారులకు హెల్మెట్ లేనిది... పెట్రోల్ పోయకూడదు




**చిట్యాల ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గారి ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'అరివే అలివ్' కార్యక్రమంలో భాగంగా నేడు చిట్యాల మండల కేంద్రంలోని పెట్రోల్ పంపుల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిట్యాల ఎఅ మల్లేష్ మరియు ఎస్ఐ శ్రావణ్ కుమార్ గారి సూచనలతో, మండలంలోని నాలుగు ప్రధాన పెట్రోల్ బంకుల్లో కానిస్టేబుళ్లు అస్సాం మరియు లాల్ సింగ్ లు ఈ సందర్భంగా పెట్రోల్ పంపుల వద్ద "నో హెల్మెట్ – నో ఫ్యూయల్" (హెల్మెట్ లేనిదే పెట్రోల్ లేదు) అనే స్టిక్కర్లను అతికించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని బంక్ యజమానులకు మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరియు వాహనదారుల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ అధికారులు కోరారు. ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు మరియు పెట్రోల్ బంక్ యజమానులు పోలీసులకు సహకరించి ప్రమాద రహిత సమాజానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నమైన వేములవాడ ఆలయంలో ఉన్నా దర్గాను తొలగించడం హేయమైన చర్య



**దర్గాను తొలగించి సెక్యులర్ హిందువులు, ముస్లింల మనోభావాలను దెబ్బతీశారు**

**ఈమాన్ విశ్వాసాన్ని అమ్ముకొని ముతవల్లి ఇఫ్తేఖార్ హుస్సేన్ దర్గా తొలగింపునకు ఇచ్చిన ఎన్వోసి ఎలా చెల్లుతుంది**

**వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా దర్గాను ఎలా కూల్చివేస్తారు**

**సెక్యులర్ ముసుగులో ముస్లింల ఓట్లు దండుకొని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ముతవల్లి తో మిలాఖత్ అయి దర్గాను కూల్చివేయించారు**

**బిజెపి, ఆర్ఎస్ఎస్ వాళ్లకంటే సెక్యులర్ ముసుగు వేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాసే ప్రమాదకరం**

**వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా దర్గాలో ఎలాంటి కార్యకలాపాలు చేయొద్దని సిరిసిల్ల కలెక్టర్‌కు, వక్ఫ్ బోర్డు సీఈవో నోటీసులు ఇచ్చారు**

**కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే దర్గాను తొలగించిన స్థానంలో తిరిగి పునర్ నిర్మాణం చేయాలి**


**ప్రభుత్వ పరంగా సరైన నిర్మాణం చేస్తే లోపలికి ఎందుకు అనుమతించడం లేదు..**

**భక్తుల అనుమానాలను నివృత్తి చేయాలి. ఎమ్మెల్యే దాటవేత వైఖరిని ప్రదర్శించడం సరికాదు**

**ఇలాంటి ఘటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో బద్నాం అవుతోంది**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శలు**





**వేములవాడ ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో వేములవాడ ఆలయంలోని దర్గాను వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా తొలగించడం హేయమైన చర్య అని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. మంగళవారంఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు వేములవాడ లోని ప్రఖ్యాత 800 సంవత్సరాల చరిత్ర కలిగిన హజ్రత్ తాజుద్దీన్ ఖాజా బక్ష్ వార్ రహ్మతుల్లా అలైహి దర్గాను దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు కూల్చివేశారనే సమాచారం మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో.. ఎంఐఎం కార్పొరేటర్లు ఆతిన ఆతిఫ్, ఇబ్రహీం, మొహసీన్ మొహియుద్దీన్, మాజిద్ హుస్సేన్ లతో కలిసి వేములవాడకు వెళ్లారు. జరిగినటువంటి యావత్ అంశాన్ని బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి ఫోన్లో వివరించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో ఫోన్ లో మాట్లాడారు. దర్గాను కూల్చివేయలేదని, రెనోవేషన్ కోసం గోడలను మాత్రమే తొలగించామని, ఎమ్మెల్యే అబద్ధం చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్నానని, రేపు లేదా ఎల్లుండి క్షేత్ర స్థాయిలో వెళ్లి దర్గాను పరిశీలిద్దామని, గుడి రెనోవేషన్ పనులు జరుగుతుండటంతో గుడి పరిసరాల్లోకి ఎవరిని అనుమతించడం లేదని, తాను వచ్చాక, జిల్లా అధికారులతో కలిసి పరిశీలన చేద్దామని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెప్పారని తెలిపారు. ఈ అంశంపై తాను వక్ఫ్ బోర్డు చైర్మన్ తో మాట్లాడానని వక్ఫ్ బోర్డు చైర్మన్ అహ్మతుల్లా హుస్సేని దర్గా కూల్చివేసిన అంశం వక్ఫ్ బోర్డుకు సమాచారం లేకుండానే చేశారని చెప్పారన్నారు. ముతవల్లి ఇఫ్తేఖార్ హుస్సేన్ నిర్వాకం వల్లనే ఈ ఘటన జరిగిందన్నారు. ముతవల్లి షిప్ నుంచి తొలగిస్తామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చైర్మన్ చెప్పారని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వక్ఫ్ చట్టం ప్రకారం 800 సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గాను అక్కడి నుంచి కూల్చివేసిన తొలగించాలని కుట్రలు చేసిన అది చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని, పురాతనమైన దర్గాను గనుక తొలగిస్తే సెక్యులర్ హిందువులు, ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తే భక్తుల ఆగ్రహానికి గురవుతారని చెప్పారు. దర్గా మూతవల్లి ఇఫ్తే కార్ హుస్సేన్ డబ్బులకు అమ్ముడుపోయి దర్గాను తొలగించాలని, ఎన్ఓసి ఇచ్చినట్లు ప్రాథమికంగా సమాచారం స్థానికుల నుంచి తమకు వచ్చిందన్నారు. అది దర్గా కాదు చిల్లా ముబారక్ అని ఎన్ఓసి ఇచ్చినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుందని, దర్గా ముతవల్లి తన ఈమాన్ విశ్వాసాన్ని అమ్ముకొని ఈ లెటర్ ఎమ్మెల్యేకు, ఎండోమెంట్ శాఖకు ఇచ్చాడని, ఇచ్చినటువంటి ఎన్ఓసీని చూపెట్టాలని దర్గా ముతవల్లిని తాము కోరగా.. వచ్చి చూపెడతానని ముతవల్లి ఇఫ్తేఖార్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడని, ఎప్పటికైనా ఇఫ్తే ఖార్ హుస్సేన్ కు ప్రజల నుంచి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దర్గా సంరక్షణ బాధ్యతలు చేపట్టే ముతవల్లికి ఎన్ఓసి ఇచ్చే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు స్పందించి తక్షణమే దర్గా ముతవల్లి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తేదీ:-17.10.2025 రోజున ఫైల్ నెంబర్ 11508/పీఆర్వోటి/కెఎం ఎన్ఆర్/2008/సప్లై ద్వారా వక్ఫ్ బోర్డు



సీఈవో రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కు సర్క్యులర్ నోటీసును పంపించా రన్నారు. దర్గాకు సంబంధించి వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఎలాంటి రెనోవేషన్ చేయడం, కూల్చివేయడం, ఎవరికి లీజుకు ఇవ్వడం వంటివి చేయకూడదని సర్క్యులర్ నోటీసులో స్పష్టంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఇలా అసత్యాలు చెప్పడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతుందన్నారు. ఎన్నికల్లో సెక్యులర్ వాదులుగా వచ్చి ముస్లింల, సెక్యులర్ వాదుల ఓట్లు దండుకొని, చారిత్రక మతపరమైన కట్టడాలను, ఇష్టారాజ్యంగా ఎలా కూల్చి వేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఈ నిర్మాణ పనులు జరుగుతుండగా, ఎమ్మెల్యే కు సమాచారం లేకుండా దర్గా ఎలా కూలుతుందని విమర్శించారు. పవిత్ర రంజాన్ మాసంలో దర్గాలను కూల్చివేయడం, ముస్లింల మనోభావాలు దెబ్బతీయడం వంటి ఘటనలు చూస్తుంటే, అసలు ఆది శ్రీనివాస్ కాంగ్రెసా లేక ఆర్ఎస్ఎస్సా అర్థం కావడం లేదన్నారు. వేములవాడ లో ప్రజాస్వామ్యం ఉందా లేదా అనే అనుమానం కలుగుతోందన్నారు. సంఘ్ పరివార్, బిజెపి నేతలకంటే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రమాదకరమైన వ్యక్తి అని అర్థమవుతుందన్నారు. తొలగించిన స్థానంలో దర్గాను పునర్ నిర్మాణం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

